నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com





# గుంటూరు పల్నాడు

గురువారం 17 జులై 2025 - పేజీలు 8




# ఎండలు బాబోయ్..!

- మొగం దాటేసిన రుతుపవనాలు
- ఖరీఫ్ సాగు కోసం రైతుల ఎదురుచూపులు

## వర్షాకాలంలో ఉక్కపోత

ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు మోహం దాటేసినట్లుగా కనిపిస్తోంది. సాధారణంగా జూన్‌లో కుండపోత వర్షాలతో కళకళలాడే పల్నాడు ప్రాంతం, ఈ ఏడాది 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకున్న ఉష్ణోగ్రతలతో ఉక్కపోతలో కాలిపోతోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు పుష్కలంగా ఉన్నప్పటికీ వాతావరణం అనుకూలించకపోవడంతో సాగు నీటి విడుదల ఆలస్యమవుతోంది. దీంతో ఖరీఫ్ సీజన్‌ను ముందస్తుగా ప్రారంభించాలని ఆశించిన రైతులు అయోమయంలో మునిగిపోయారు.

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య:** భారతదేశంలో అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతాల్లో పల్నాడు ఒకటని అంటారు. ఈ సంవత్సరం జూన్ మొదటి వారంలో వర్షాలు విస్తారంగా

మిగతా 3లో

# ఎం ఎస్ ఎం ఈ. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌ని కలిసిన తులసి యోగేష్ చంద్ర

### వినతి పత్రాన్ని అందజేసిన రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు యోగిష్ చంద్ర



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** లఘు ఉద్యోగ భారతి రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తులసి యోగిష్ చంద్ర ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కమిటీ ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావును బుధవారం మంగళగిరిలోని కార్యాలయంలో కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని ఎంఎస్ ఎం ఈలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరిస్తూ కమిటీ ఒక వినతిపత్రాన్ని సమర్పించింది. చర్చించిన అంశాలలో అధిక పారిశ్రామిక విద్యుత్ ఛార్జీలు, ప్రభుత్వ శాఖల నుండి ఆలస్యంగా చెల్లింపులు, నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత, ఆర్థిక సహాయం పొందడంలో ఇబ్బందులు, మెమోరాండం ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ ఎంసిడిటిపై అధిక ఛార్జీలు ఉన్నాయని తెలిపారు. ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు నూతన రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలుపుతూ రాష్ట్ర కమిటీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తులసి యోగిష్ చంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం అభివృద్ధి కోసం లఘు ఉద్యోగ భారతితో కలిసి పని చేయడానికి పూర్తి మద్దతు ఇస్తానని ఆయన ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి ధరనీష్, ఉపాధ్యక్షులు కమల్ నయన్ బాగ్, సంయుక్త కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వర రావు, కార్యదర్శి తోట రామకృష్ణ, తీసే సభ్యులు విటల్ ప్రసాద్ ఉన్నారు.



## నగరంలో యధావిధిగా తాగునీటి సరఫరా

### ఇన్చార్జి కమిషనర్ ఓబులేసు వెల్లడి

**గుంటూరు నగర పాలన సంస్థ, మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో గురువారం నుండి నగరంలో యధావిధిగా త్రాగునీటి సరఫరా జరుగుతుందని నగర (ఇంచార్జీ) కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ (ఇంచార్జి) మాట్లాడుతూ గుంటూరు నగరానికి త్రాగునీటి సరఫరా జరిగే మేజర్ పంపింగ్ కేంద్రమైన ఉండవల్లి నుండి వచ్చే మార్గంలో

మిగతా 3లో


విజ్ఞాన్ అంటేనే 48 సంవత్సరాల నమ్మకం

ABET NAAC A+ nirf Ranked 72 2024 NBA ACCREDITED AICTE UGC 12(B) STATUS

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ
www.vignan.ac.in



అడ్మిషన్లు జరుగుచున్నవి 2025-26
#FUTURE ASSURED

- B.Tech
- B.Pharmacy
- Pharm-D
- B.Sc (Hons) Agriculture | B.Sc (M.S.Cs)
- BA LLB (Hons) | BBA LLB (Hons)
- BCA, BBA, B.Sc (Hons with Lateral Exit option)
- B.Sc (Data Science, Psychology, Acturial Science)
- Diploma (CSE, ECE, EEE, MECH)
- M.Tech | MCA | MBA
- M.Pharmacy
- MA (English) | M.Sc.(Data Science, Psychology)
- M.Sc.(Chemistry / Organic Chemistry)
- Ph.D and other Courses

85-90 శాతం ఉద్యోగాలు*
10-15 శాతం ఉన్నత చదువులు

B.Tech.+Civil Services (IAS, IPS etc.)

**విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకతలు :**

- విద్యార్థుల ప్రణాళికలో ప్రాజెక్ట్ ఆధారిత పాఠ్యాంశాలను మాత్రమే కాకుండా ఇప్పుడున్న ఐటీ ఉద్యోగాలు అందుకోవడానికి అన్ని కోర్సుల్లో కంప్యూటర్స్‌కు సంబంధించిన అనేక అంశాలను 30% నుంచి 40% వరకు చేర్చటం.
- బహుళజాతి సంస్థలకు అవసరమైన టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడానికి ప్రతి కోర్సులో ప్రాజెక్టులను విద్యార్థులు కలిసి నిర్వహించేలా చూడటం.
- ప్రాక్టికల్ ఓరియెంటెడ్ టెక్నికల్ శిక్షణ.
- కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరచటానికి కేంబ్రిడ్జి యూనివర్సిటీతో ఒప్పందం.
- విద్యార్థులకు సివిల్ సర్వీసెస్‌తోపాటు ఇతర కాంపిటీటివ్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ.
- శారీరక దృఢత్వానికి (ఫిజికల్ ఫిట్‌నెస్) అత్యంత ప్రాధాన్యతనిచ్చి వాటికి మార్కులను కేటాయించి, ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండేలా చూడటం.

**ప్రతిభకు ప్రోత్సాహం..**
- ఎంసెట్, ఇంటర్మీడియట్‌లలో ప్రతిభ ఆధారంగా స్కాలర్‌షిప్పులు.
- ప్రతి ఏడాది రూ. 3 కోట్ల నుంచి రూ. 4 కోట్లకు పైగా స్కాలర్‌షిప్పులు.

Apply Online :
admissions.vignan.ac.in

విజ్ఞాన్స్
Foundation for Science, Technology & Research
(డీమ్డ్ టు బి యూనివర్సిటీ)
(Estd u/s 3 of UGC Act of 1956)
GUNTUR - HYDERABAD

Vadlamudi, Guntur Dist - 522213. Andhra Pradesh, India.
Cell : 7799 427 427, 98661 81233, 99515 26483

## నివేశ స్థలాలకు దరఖాస్తు చేసుకోండి: తాసిల్దార్ ధనలక్ష్మి



**పెదకూరపాడు (మేజర్ న్యూస్) :** ఇంటి నివేశ స్థలం కోసం పెదకూరపాడు సచివాలయంలో ఆన్లైన్ చేసుకోవాలని తహసీల్దార్ ధనలక్ష్మి బుధవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్ లో భాగంగా నివేశ స్థలాలు మంజూరు చేయనున్నామన్నారు. అర్హత కలిగిన వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు,ఫోటోతో సచివాలయంలో సంప్రదించాలన్నారు.ప్రాథమిక విచారణ నిమిత్తం వీఆర్వోలు పరిశీలించి అనంతరం అర్హులకు నివేశ స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## డ్రాగన్ ఫ్రూట్ సాగును పరిశీలించిన అధికారులు





**పెదకూరపాడు (మేజర్ న్యూస్) :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలకు అవకాశం కల్పించి సబ్సిడీతో మొక్కలు అందిస్తూ రైతులకు మేలు చేకూరుస్తుందని ఏపీఓ కోటమ్మ తెలిపారు. రైతులు పండ్ల తోటల పెంపకానికి మొగ్గుచూపి ప్రభుత్వం సబ్సిడీ తో ఇచ్చే మొక్కలు సాగు చేసి అధిక లాభాలు పొందాలని ఏపీఓ కోటమ్మ కోరారు. బుధవారం ప్లాంటేషన్ మేనేజర్ తో కలిసి స్థానికంగా సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించారు. ఎకరానికి 2 లక్షల వరకు ప్రభుత్వం పంట సాగు నిమిత్తం అందిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. డ్రాగన్ ఫ్రూట్ అధిక దిగుబండినిస్తుందని రైతు తెలిపారు. మరిన్ని వివరాలకు ఏపీఓని కలవాలి అన్నారు.

## 5 వ రోజుకి చేరిన సత్తెనపల్లి మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** రోజు రపట్టణంలోని ప్రధాన వీధుల్లో సెక్షన్ వర్కర్స్,పారిశుధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటూ ర్యాలీ నిర్వహించారు. పర్మినెంట్ చేయాలంటూ నినాదాలతో స్లోగన్స్ ఇస్తూ ముందుకు సాగారు. రోజురోజుకు మా సమ్మెకు మద్దతు పెరుగుతుందని మా డిమాండ్స్ నెరవేర్చకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని పారిశుధ్య కార్మికులు తెలిపారు.






## రాజీ మార్గమే రాజమార్గం : సీనియర్ సివిల్ జడ్జ్ విజయ్ కుమార్ రెడ్డి








**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** రాజీ మార్గమే రాజమార్గమని సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సివిల్ జడ్జ్ సీనియర్ డివిజన్ వి విజయకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మీడియేషన్ ఫర్ నేషన్ అని భారీ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ర్యాలీ మార్కెట్ యార్డ్ నుండి సత్తెనపల్లి తాలూకా సెంటర్ మీదుగా మార్కెట్ యార్డ్ వం-కు కొనసాగింది. ర్యాలీలో న్యాయవాదులు మీడియేషన్ ఫర్ ద నేషన్, రాజీమార్గమే రాజీమార్గం, రాజీ పడదగన కేసుల్లో రాజీపడి, సమయం డబ్బు ఆదా చేసుకోండి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న కేసులు కు సత్వర పరిష్కారనికి మధ్యవర్తిత్వమే ఒక్కటే మార్గమని, దీని ద్వారా కక్ష దారులకు సమయం డబ్బు ఆదా చేసుకోవచ్చు అన్నారు. సుప్రీం కోర్టు ప్రవేశపెట్టిన మధ్య వర్తిత్వం ద్వారా ఎలాంటి కేసులైన వెంటనే పరిష్కారం చేసుకోవచ్చన్నారు. ప్రజల్లో మధ్యవర్తిత్వం రాజీపై అవగాహన కోసమే ఈ భారీర్యాలీ ఏర్పాటు చేశామన్నారు. సత్తెనపల్లి కోర్టులో నూతనంగా మధ్య వర్తిత్వం కమిటీని నియమించినట్లు ఈ కమిటీ ప్రతిరోజు కోర్టు ఆవరణలో ఉండి పెండింగ్లో ఉన్న కేసులును పరిష్కారం చేస్తారన్నారు. కేసులకు సంబంధించి ఉభయపక్షాలు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం కోరి నట్లయితే ఆ కేసును వెంటనే పరిష్కారం చేసుకునేందుకు వీలుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి. ఖౌషీద్ హుస్సేన్, ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి పి. ప్రియదర్శిని, సెకండ్ అడిషనల్ సివిల్ జడ్జి జె. సుజన్ కుమార్, లోక్ అదాలత్ సభ్యులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. అజయ్ కుమార్, న్యాయవాదులు పోలీసులు, కోర్టు సిబ్బంది పారలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు ప్రజా సంఘాల మద్దతు

▸ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖలో పనిచేస్తున్న కార్మికులు నాలుగు రోజులుగా శాంతియుతంగా సమ్మె కార్యక్రమం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖలో పనిచేస్తున్న కార్మికులు గత నాలుగు రోజులుగా శాంతియుతంగా సమ్మె సాగిస్తున్నారు. జీతాల పెంపు, జీవో నెం. 36 అమలు, సంక్షేమ పథకాల విస్తరణ వంటి ప్రధాన డిమాండ్లతో వారు ఈ ఆందోళన చేపట్టారు. ఈ సమ్మెకు స్థానిక ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడమే ఈ ఉద్యమానికి కారణమని ఆరోపించాయి. పిడుగురాళ్ల ఐలాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని పలువురు ప్రజా సంఘాల నాయకులు బుధవారం సందర్శించి, కార్మికులకు సంఘీభావం తెలిపారు. పిడిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ "ఇంజనీరింగ్ కార్మికులు" అసాధారణ నైపుణ్యంతో పనిచేస్తున్నప్పటికీ, వారి శ్రమకు తగిన గౌరవం లభించడం లేదు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఇప్పటికీ నెరవేర్చకపోవడం అన్యాయం అని విమర్శించారు. సి. టి. యు నాయకుడు ఓర్సు కృష్ణ మాట్లాడుతూ "జీవో 36" ప్రకారం జీతాలు పెంచకపోతే, బకాయిలు చెల్లించకపోతే, ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన అలజడిగా మారుతుంది అని హెచ్చరించారు. ఆర్టిఐ జిల్లా నాయకుడు కె. కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సంక్షేమ హామీలు గుప్పించిన ప్రభుత్వం 'తల్లికి వందనం' వంటి పథకాలను అమలు చేయకుండా పారిశుధ్య కార్మికులు, చిరుద్యోగులను మోసం చేస్తోంది. ఆదాయ పరిమితి పెంచకపోవడం వల్ల అర్హులైన కార్మికులు నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడడంలో విఫలమైతే, ఉద్యమం మరింత ఉధృతమవుతుందని, ప్రజల మద్దతుతో ఇది భారీ ఉద్యమంగా రూపాంతరం చెందే అవకాశం ఉందని ప్రజా సంఘాలు హెచ్చరించాయి. కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చెత్త సేకరణను పరిశీలించిన ఈ ఓ ఆర్ డి



**నకరికల్లు :** నకరికల్లు మండలంలోని దేచవరం గ్రామాన్ని ఈ ఓ ఆర్ డి కె. వి శివ ప్రసాద్ సందర్శించారు. ఇంటి వద్దనే తడి చెత్త – పొడి చెత్త వేరు చేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. ప్రతిరోజు ఇంటింటికి చెత్త సేకరణ జరిగే విధానాన్ని ప్రజల వద్ద నుండి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్డు కిరువైపులా చెత్తకుప్పలు ఉండకూడదని వాటిని వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శి దుర్గారావు కి ఆదేశించారు.. ప్రతినెల సకాలంలో గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు చెల్లించాలని ఆయన తెలిపారు. గ్రామంలో ఉన్న S W P C షెడ్ వినియోగంలోకి తీసుకువచ్చి గ్రామ ప్రజలందరికీ తెలిసే విధంగా ప్రచారం చేయాలని సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శి కి శివ ప్రసాద్ సూచించారు.

## కొర్నెపాడు అధ్యక్షుడిగా మన్నవ

**వట్టిచెరుకూరు: మేజర్ న్యూస్ :**

మండలంలోని కొర్నెపాడు గ్రామంలో తెలు గుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులుగా మన్నవ వెంకట అప్పారావు, ఉపాధ్యక్షుడిగా చిలక దీపిక, ప్రధాన కార్యదర్శిగా అమావాస్య సీతా రామయ్యతో పాటు మరో ఐదుగురు సభ్యులుగా కార్యవర్గాన్ని ధ్రువీకరిస్తూ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆమోదించారు. ఈ మేరకు టీడీపీ మండల మాజీ అధ్యక్షులు మన్నవ పూర్ణచంద్రరావు, గ్రామ మాజీ సర్పంచ్ మన్నవ ఏడుకొండలు, గ్రామ టీడీపీ నాయకుల సూచనల మేరకు ఈ ఎంపిక నిర్వహించినట్టు అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకట అప్పారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మన్నవ వెంకట అప్పారావు మాట్లాడుతూ గ్రామం లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అందరిని కలుపుకొని గ్రామం లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పారు. గ్రామ పార్టీ అధ్యక్షులు గా ఎన్నికయిన అప్పారావు ను పలువురు అభినందించారు.



# ప్రతి హామీ నిలబెట్టుకున్నాం: ప్రజలకు సువర్ణపాలన అందిస్తున్నాం

- అందుకే ప్రజల నుంచి విశేష స్పందన
- సూపర్ సిక్స్ పథకాల్లో 80 శాతం అమలు
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రతి మాటా నిలబెట్టుకుంటున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన- తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలో 17వ డివిజన్ చాకలికుంట ప్రాంతంలో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ డివిజన్ లో గతంలో కనీసం సౌకర్యాలు కూడా ఉండేవి కాదు. విద్యుత్, మంచినీటి అవసరాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. ఏడాది కాలంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా, విద్యుత్, రోడ్ల వంటి సమస్యలకు పరిష్కారం చూపించారు. దీంతో ఎమ్మెల్యే నసీర్ తమ ప్రాంతానికి రావడంతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. చిరునవ్వులతో ఆశీర్వదిస్తూ సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం వెంట నడిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను సావధానంగా ఆలకిస్తూ ముందుకు కదిలారు. తమ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎలాంటి ప్రణాళికలు చేయాలో చెప్పండంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా ? లేవా ? ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా ? టెక్నికల్ గా అర్హులకు ప్రభుత్వ పథకాలు నిలిపివేశారా ? అంటూ ప్రతి అంశంపై పూర్తి వివరాలు తీసుకున్నారు. కొందరు ప్రభుత్వ పథకాలు తమకు రావాల్సి ఉందని చెప్పడంతో వారి వివరాలు నమోదు చేసుకున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సువర్ణపాలన సాగుతోందని, గుంటూరు తూర్పు నియోజకవర్గం రూపురేఖలు మార్చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు తల్లికి వందనం, పింఛన్ల పెంపు వంటి పథకాలతో ప్రజలకు చేరువయ్యామని వివరించారు. రాబోయే రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించబోతున్నామని వెల్లడించారు.

**17వ డివిజన్ లో పార్టీ కార్యాలయం ప్రారంభం**

17వ డివిజన్ కు సంబంధించి చాకలికుంట కీర్తి కాటా వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నిత్యం ప్రభుత్వ సేవలు అందేందుకు పార్టీ నాయకులు కృషి చేయాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా పార్టీ స్థానిక కార్యాలయం గుర్తుకు వచ్చేలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పార్టీ కార్యకర్తలే ఊపిరి అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈస్ట్ అబ్జర్వర్ గంజం రాఘవేంద్ర, దాసరి రాజా మాస్టర్, మల్లెంపుడి శ్రీనివాస్, బ్రహ్మ స్వామి శ్రీనివాసరావు,ఈర్ల గురవయ్య, గోల్డ్ రఫీ, శ్రీను, చల్ల ఆంజనేయ ప్రసాద్, వాకా వీరారెడ్డి, కలాం, మురళీకృష్ణ, పాటిబండ్ల శ్రీనివాసరావు, నాగరాజు, గోపి, మాల్యాద్రి, రహమతున్నిసా,లక్ష్మి, జగదీష్, జానీ, రాంబాబు పాల్గొన్నారు.

## మార్గదర్శకులను మనసుతో ఆహ్వానించండి

**బంగారు కుటుంబాలు వెన్నుదన్నుగా నిలుద్దాం**

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు, మేజర్ న్యూస్:** తూర్పు నియోజకవర్గంలో పీ-4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాల ఆర్థిక ప్రగతి సాధించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో పీ-4 అధికారుల బృందంతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మార్గదర్శకులను మనసుతో ఆహ్వానించాలని, సామాజిక బాధ్యతను వివరించాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యసాధనలో భాగంగా ముం దడుగు వేస్తున్నామని తెలిపారు. దీని కోసం రియల్ ఎస్టేట్, సేవా రంగాలు, ఎన్ఆర్ఐలు, ఇతర విభాగాల్లోని మార్గదర్శకులను గుర్తించాలని సూచించారు.

## నగరంలో యధావిధిగా తాగునీటి సరఫరా

**మొదటిపేజి తరువాయి**

నులకపేట దగ్గర పడిన గండి వలన, అలాగే పంపింగ్ కేంద్రాల్లోని అప్కాస్ కార్మికుల సమ్మె వలన నగరంలో గత 2 రోజులుగా త్రాగునీటి సరఫరాలో సమస్యలు ఏర్పడినాయన్నారు. నగరపాలక సంస్థ కాల్ సెంటర్, స్థానిక రిజర్వాయర్ల పరిధిలో ప్రజ అవసరాల మేరకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేశామని తెలిపారు. నులకపేట దగ్గర పడిన గండిని పూర్తి స్థాయిలో పూడ్చి వేయడం జరిగిందని, అలాగే సమ్మెలో ఉన్న వారిలో 27 మంది బుధవారం నుండి విధుల్లో చేరారన్నారు. బుధవారం మధ్యాహ్నం నుండి యధావిధిగా అనగా ఉండవల్లి, సంగం జాగర్లమూడి నుండి నీటిని పంపింగ్ చేస్తున్నామన్నారు. బుధవారం సాయంత్రం పాక్షికంగా, గురువారం ఉదయం నుండి యధావిధిగా నగరంలో సరఫరా జరుగుతుందన్నారు. అప్కాస్ కార్మికుల సమస్యల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున ప్రజలకు అత్యవసరమైన త్రాగునీటి సరఫరాని ఇబ్బందికి గురి చేయకుండా సమ్మె విరమించి కార్మికులు విధుల్లో చేరాలని కోరారు.

## ఏరోస్పేస్ ఇండస్ట్రీకి మంత్రి లోకేష్ ఆహ్వానం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** అమరావతి: కర్ణాటక రాష్ట్రంలోని ఏరోస్పేస్ పరిశ్రమలను మంత్రి లోకేశ్ ఏపీకి ఆహ్వానించారు.బెంగళూరు సమీపంలోని దేవనహళ్లి తాలూకాలోని చన్నరాయపట్న, చుట్టుపక్కల గ్రామాల్లో ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం చేపట్టదలచిన భూసేకరణ ప్రక్రియను కర్ణాటక ప్రభుత్వం ఉపసంహరించుకుంది. రైతుల తీవ్ర నిరసనల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ ప్రకటన చేశారు. ఏరోస్పేస్ ప్రాజెక్టు కోసం 1,777 ఎకరాలను సేకరించాలని కర్ణాటక ప్రభుత్వం తొలుత ప్రణాళిక వేసింది. అయితే, ఈ ప్రాంతంలోని రైతులు, భూయజమానులు భూసేకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. పరిశ్రమలు తరలిపోయే అవకాశం ఉన్నప్పటికీ, రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ భూసేకరణను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రకటించారు. ఈ విషయం తెలిసి ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు.

# వర్షాకాలంలో ఉక్కపోత

**మొదటిపేజి తరువాయి**

కురవడంతో రైతులు ఖరీఫ్ సాగును ప్రారంభించేందుకు సన్నద్ధమయ్యారు. కానీ జూలై మొదటి వారం గడిచినా వర్షాలు రాకపోవడంతో వ్యవసాయ కార్యకలాపాలు స్తంభించాయి. భారత వాతావరణ శాఖ ( ఐఎండి ) గణాంకాల ప్రకారం 2025 జూన్-జూలైలో ఆంధ్రప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం 20 నుంచి 30శాతం తక్కువగా నమోదైంది, ముఖ్యంగా పల్నాడు జిల్లాలో ఈ కొరత మరింత తీవ్రంగా ఉంది.స్థానిక రైతు ఈశరయ్య నకరికల్లు సమీపంలోని ఒక గ్రామంలో, తన ఆరు ఎకరాల పొలంలో వరి సాగు కోసం సన్నాహాలు చేశాడు. "మేము జూన్‌లో వర్షం కోసం ఎదురుచూశాము, కానీ ఒక్క చినుకు కూడా రాలేదు. ఇప్పుడు జలాశయాల్లో నీరు ఉన్నా, కాలువల్లో విడుదల చేయకపోతే మా పొలాలు ఎడారులుగా మారతాయి," అని ఆవేదన వ్యక్తం చేశాడు.

**జలాశయాల్లో నీరు, పొలాల్లో లేవు**

శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ జలాశయాలు ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయానికి ప్రాణవాయువు. ఈ జలాశయాలు ప్రస్తుతం గణనీయమైన నీటి నిల్వలను కలిగి ఉన్నాయి. నాగార్జునసాగర్‌లో 2025 జూలై నాటికి సుమారు 120 టీఎంసీ నీటి నిల్వ ఉందని, శ్రీశైలంలో 80 టీఎంసీ నీరు అందుబాటులో ఉందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. అయితే వర్షాలు లేకపోవడం వల్ల నీటి విడుదల ఆలస్యమవుతోంది. "త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. సాగునీటి విడుదలకు వారానికొకసారి విధానం అనుసరిస్తాం అని జిల్లా కలెక్టర్ నరసరావుపేటలో జరిగిన సమీక్షా సమావేశంలో పేర్కొన్నారు.ఈ పరిస్థితి రైతులకు ఆర్థిక ఒత్తిడిని తెచ్చిపెడుతోంది. ఖరీఫ్ సీజన్ కోసం విత్తనాలు, ఎరువులు, మరియు కూలీల కోసం రైతులు రుణాలు తీసుకున్నారు. కానీ వర్షాలు లేకపోవడం, నీటి విడుదల ఆలస్యం కారణంగా వారి పెట్టుబడులు నీటిలో కొట్టుకుపోతున్నాయి.

**అనిశ్చితి నీడలు..** భారత వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, 2025లో నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా, అసమానంగా ఉండవచ్చని అంచనా వేసింది. పల్నాడు జిల్లాలో జూన్-జూలైలో సాధారణ వర్షపాతం 150-200 మి.మీ. ఉండాల్సి ఉండగా, ఈ సంవత్సరం కేవలం 50-70 మి.మీ. మాత్రమే నమోదైంది. ఈ కొరత వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. "వర్షాలు లేకపోతే, జలాశయాల్లో నీరు ఉన్నా సాగు సాధ్యం కాదు. నీటి విడుదలకు వాతావరణం కీలకం," అని వ్యవసాయ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

**రైతుల ఆవేదన..** జిల్లాలో వ్యవసాయం ప్రధాన ఆధారం. జిల్లాలో సుమారు 2.5 లక్షల హెక్టార్లలో వరి, పత్తి, మిరప, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేస్తారు. కానీ ఈ సంవత్సరం వర్షాల కొరత, నీటి విడుదల ఆలస్యం కారణంగా కేవలం 30శాతం పంటల సాగు మాత్రమే ప్రారంభమైంది. రైతులు ప్రభుత్వం నుండి తక్షణ సహాయం కోరుతున్నారు. "మాకు విత్తనాలు, ఎరువులపై సబ్సిడీలు, రుణాల మినహాయింపు కావాలి. లేకపోతే ఈ సంవత్సరం బతకడం కష్టం," అని స్థానిక రైతు సంఘం నాయకుడు ఒకరు అన్నారు.జిల్లా కలెక్టర్ నీటిపారుదల, వ్యవసాయ, మరియు గ్రామీణ నీటి సరఫరా అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలని, సాగునీటి విడుదలకు వారబందీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. అయితే, రైతులు ఈ చర్యలు తాత్కాలికమని, దీర్ఘకాలిక పరిష్కారాలు అవసరమని పేర్కొంటున్నారు.

**దీర్ఘకాలిక పరిష్కారాలు..** వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన పల్నాడు జిల్లాకు వాతావరణ మార్పులు పెను సవాలుగా మారాయి. నీటి నిల్వ, సాగునీటి సమర్థ వినియోగం కోసం ఆధునిక సాంకేతికతలు, బిందు సేద్యం, మరియు వర్షపు నీటి సంరక్షణ వంటి పద్ధతులను ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు. అదనంగా, వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్ట్ వంటి నీటిపారుదల పథకాలు పూర్తయితే, సాగునీటి సమస్యలు గణనీయంగా తగ్గుతాయని రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు.పల్నాడు జిల్లా రైతులు వర్షాల కొరత, నీటి విడుదల ఆలస్యంతో కలత చెందుతున్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు ఉన్నప్పటికీ, వాతావరణ అనిశ్చితి వారి ఆశలపై నీళ్లు చల్లింది. ప్రభుత్వం తక్షణ చర్యలతో పాటు దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ 67వ రోజు ప్రజాదర్బార్

- లోకేష్ కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు
- పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో ఉదయం 67వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను తమ కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలి వచ్చారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి.. వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

**రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు**

**వ్యాపారంలో వాటా అంటూ ద్వారంపూడి అనుచరుడు మోసం చేశాడు**

వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు కె.రాజభాస్కర రెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసం చేశాడని, విచారించి తగిన న్యాయం చేయాలని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వైసీపీ హయాంలో తనపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు చంపుతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో గత 19 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 2,400 మందికి హెచ్ఆర్ పాలసీ లేదా మినిమమ్ టైమ్ స్కేలు ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కార్పొరేషన్ లో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నియామకానికి సంబంధించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.
- గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన వితంతు పెన్షన్ ను పునరుద్దరించాలని మంగళగిరి నియోజకవర్గం గుండిమెడ గ్రామానికి చెందిన పులపా మంగమ్మ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 2016లో ప్రభుత్వం భూములు సేకరించిందని, అయితే కొంతమంది రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని గ్రామానికి చెందిన డి.వెంకట్రావు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు.



గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమాల కారణంగా పరిహారం అందక తాము తీవ్రంగా నష్టపోయామని, విచారించి తమకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. తమ నాలుగేళ్ల కుమారుడి గుండె శస్త్రచికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య సాయం అందించాలని కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పెదపులిపాక గ్రామానికి చెందిన తిరుమాని విమల్ రాజు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు.

## కూటమి ప్రభుత్వం రైతాంగమునకు ఎంతో మేలు చేస్తుంది : యార్డు చైర్మన్ ఉన్నం ఝాన్సీ రాణి







**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ రైతాంగములకు ఎంతో మేలు చేస్తుంద నీప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఝాన్సీ రాణి అన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం నూతన కమిటీ పాలకవర్గ తొలి సమావేశం నిర్వహించారు .తదనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తనకు అవకాశం . కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్ మాట్లాడుతూ రైతుల అమాలీల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తదనంతరం యార్డ్ డైరెక్టర్లను శాలువాలతో సన్మానించారు . ఈ సమావేశంలో యార్డ్ ఉన్నత శ్రేణి కార్యదర్శి జై వి సుబ్బారావు ,వైస్ చైర్మన్ రవి , కిషోర్ , శ్రీ అనిత , డైరెక్టర్లు పాల్గొన్నారు

## 75త్యాల్లూరు పీఎం శ్రీ హైస్కూల్లో ఎన్.సి.సి సెలెక్షన్స్





**పెదకూరపాడు (మేజర్ న్యూస్):** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండల పరిధి 75 త్యాళ్ళూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2025-26 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఎన్.సి.సి జె.డబ్ల్యు అండ్ జేడీ ఎంపికలు మంగళవారం పాఠశాల ఆవరణలో గుంటూరు 25(ఎ) బి.ఎన్ ఎన్.సి.సి యూనిట్ వారు చేపట్టారు. దీనిలో 50 మంది విద్యార్థులు పాల్గొనగా 26 మంది ఎంపికైనట్లు స్కూల్ ఎన్.సి.సి ఆఫీసర్ షేక్ నాగులు మీరా తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో హవల్దార్ ఎస్.కె సైదా, సుబేదార్ బహాదూర్ సింగ్ లు పాల్గొన్నారు. దేశంలోని యువతను క్రమశిక్షణ, దేశభక్తి గల పౌరులుగా అభివృద్ధి చేయడంలో ఎన్.సి.సి ప్రముఖ పాత్ర పోషిస్తుందని,ఇది పూర్తి చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు వీరికి సహకారం అందించారు.

# న్యాయవాదిపై సంఘ విద్రోహశక్తుల దాడిని ఖండించిన న్యాయవాదులు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని నాలుగు న్యాయస్థానాల్లో న్యాయవాదులు విధులను బహిష్కరించి న్యాయదేవత విగ్రహం వద్ద సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. సోమవారం రాత్రి తుళ్లూరు కు చెందిన న్యాయవాది ఎమ్. మోహనరావు, అతని భార్య పై కొందరు సంఘ విద్రోహశక్తులు తీవ్రంగా దాడి చేయడాన్ని ఖండించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రోజు,రోజుకు న్యాయవాదులు పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ,ప్రభుత్వం న్యాయవాదుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలి అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ అన్నారు. న్యాయవాదుల ఐక్యత వర్ధిల్లాలి,,,న్యాయవాదుల పై జరుగుతున్న దాడులను ఖండించండి,,తుళ్లూరు న్యాయవాది ఎమ్. మోహనరావు అతని భార్య పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి,, కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలనిలిఅని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గంగూరి అజయ్ కుమార్,బి. ఎల్ చిన్నయ్య,చిన్నం మణి బాబు, షేక్ జానీ ఖాజావలి,దివ్వెల శ్రీనివాసరావు, రాజశేఖరుని గోపాల కృష్ణమూర్తి,చావా బాబురావు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, చవల బాల కోటయ్య,కాకర్ల నాగ హరిబాబు, బొక్కా సంగీతరావు,మన్నెం



వెంకటేశ్వరరావు, గంటా వెంకట శివ, రాజవరపు నరసింహారావు, నాగుర్, గుజ్జర్లపూడి సురేష్, యేసురత్నం, జోజి,రామాంజీ,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ పాండును పరిశీలించిన కలెక్టర్ అరుణ్ బాబు

**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఫామ్ పాండు పరిశీలించిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఈ సందర్భంగా మండలంలో ఎన్ని ఫామ్ పౌండ్లు ఉన్నాయి, ఎన్ని పూర్తి చేశారు అని తెలుసుకున్నారు, శాంక్షన్ నైనా అన్ని ఫామ్ పౌండ్లను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు, ఈ సందర్భంగా అక్కడే పనిచేస్తున్న కూలీలతో మాట్లాడుతూ ఎన్ని గంటలు పని చేస్తున్నారని తెలుపుగా ఏడు గంటల నుండి 11 గంటల వరకు పనిచేస్తున్నామని, మరల సాయంత్రం కూడా వచ్చి చేస్తున్నామని తెలిపారు, కూలి ఎంత పడుతుందని అడగ్గా 260 రూపాయలు పడుతున్నట్లు కూలీలు తెలిపారు, కూలీలకు 300 రూపాయలు తగ్గకుండా ఇవ్వాలని అధికారులకు



సూచించారు, అదేవిధంగా అనుపాలెం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ను ఆకాశమంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, అదేవిధంగా మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని తెలుసుకొని మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని దగ్గరుండి పరిశీలించారు, అదేవిధంగా గణపవరం, కొత్త బోధనం గ్రామాల్లో కూడా పరిశీలించారు, ఈ కార్యక్రమంలో జెసి, ఆర్డిఓ, పిడి సిద్ధ లింగమూర్తి, ఏపీ డి నారాయణ, తాసిల్దార్ దుర్గేశ్వర రావు, ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీవో వెంకటేశ్వర్లు, టి ఏ మురళీకృష్ణ, రాజ వర్ధన్, గుర్రాల జగన్ (రైతు), అనుపాలెం సర్పంచ్ సైనికొమ్ము శ్రీనివాస్ రెడ్డి వెంకట సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండల హెడ్ క్వార్టర్‌లోని ఆరోగ్య కేంద్రాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా హాస్పిటల్ లోని రికార్డ్స్ ను తనిఖీ చేశారు, అక్కడ పనిచేస్తున్న డాక్టర్స్ తో మెడిసిన్స్ స్టాక్ రూమును పరిశీలించారు, హాస్పిటల్లోని పేషెంట్స్ తో మాట్లాడుతూ ఏ విధంగా డాక్టర్స్ ట్రీట్మెంట్ అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు, హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్స్ పేషంట్లను బాగా చూసుకోవాలని ట్రీట్మెంట్ బాగా అందించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, తాసిల్దార్ దుర్గేశ్వరరావు, ఎంపీడీవో సత్యనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవితేజ నాయక్, రవిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసఆర్ సీ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి


**వట్టి చెరుకూరు మేజర్ న్యూస్:** వ్యవసాయం చేసే ప్రతి ఒక్కరూ సీసీఆర్సీ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సునీత అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతపల్లిపాడు గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల వ్యవసాయధికారి సునీత మాట్లాడుతూ అర్హత ఉన్న కౌలు రైతులు సీసీఆర్సీ కార్డు ల వలన వచ్చే ఉపయోగాలు తెలియచేసారు. అలాగే మిర్చి లో సస్యారక్షణ పద్ధతులు వివరించారు. సేంద్రియ వ్యవసాయం వలన కలిగే లాభలు వివరించారు. మినుములు మినికిట్స్ టీబీక్ 104 మరియు వీబీన్ 8 రకాలు అందుబాటులో లో ఉన్నాయని తెలియచేసారు. 100% రేయితీతో రైతులకి అంద చేయబడుతుంది అన్నారు. క్రాప్ ఇన్సూరెన్స్ వలన వచ్చే ఉపయోగాలు తెలియచేయారు. ఈ కార్యక్రమం లో వి హెచ్ ఎ మోనాలుసా మరియు రైతులు పాల్గొన్నారు.



## నా చావుకు కారణం నా భార్య

**- సెల్ఫీ వీడియో తీసుకొని యువకుడు ఆత్మహత్య**
**- సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్య చేసుకున్న బ్రహ్మయ్య బ్రహ్మయ్య**

**తాడేపల్లి . మేజర్ న్యూస్ :**



నా చావుకు నా భార్య కారణం అంటూ ఓ యువకుడు సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాలు ప్రకారం తాడేపల్లి పట్టణ పరిధిలోని నులకపేటలో నివాసం ఉండి పోతురాజు. శ్రీనివాసరావు (లేటు) విజయ ప్రమీల ఏకైక కుమారుడు బ్రహ్మయ్య(25) సంవత్సరాలు సీసీ కెమెరా ల టెక్నిక్ష్నిగా పనిచేస్తున్నాడు రెండు సంవత్సరాల క్రితం మంగళగిరి టిట్కో నివాసాల్లో నివాసముండే నారాయణ. వెంకటరమణ శ్రీదేవిలా కుమార్తె అయిన కౌశల్యతో సంబంధం కుదుర్చుకున్నారు. బ్రహ్మయ్యకు కౌశల్యకు వివాహం చేద్దామని అనుకున్న సమయంలో బ్రహ్మయ్య తండ్రి గుండెపోటుతో మృతించాడు. బ్రహ్మయ్య తండ్రి సంవత్సరకం అనంతరం కౌసల్యాను బ్రహ్మయ్య అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నాడు. వివాహం అయినప్పటి నుంచి కౌసల్య ప్రవర్తనలో నడవడికలో తేడా కనపడటంతో బ్రహ్మయ్య పలసార్లు అత్తమామలైన వెంకటరమణ ను శ్రీదేవిని హెచ్చరించాడు వారి ఇంటి కూడా పంపించేయడంతో శ్రీదేవి నులకపేటలో సొంత ఇంట్లో నివాసం ఉంటున్న బ్రహ్మయ్య దగ్గరకు భార్య వచ్చి బతిమిలాడి కాపురానికి వచ్చినట్లు బంధువులు తెలిపారు. అత్తగారి ఇంటికి వచ్చిన కౌశల్య తరచు అత్తతో గొడవలు జరగడంతో బ్రహ్మయ్య సొంత ఇంటి నుంచి ఉండవల్లి అమరావతి రోడ్ లోని సాయిబాబా గుడి వద్ద ఒక ఇంటిలో దిగాడు. అద్దె ఇంటికి వెళ్ళిన దగ్గర నుంచి శ్రీదేవి ఫోన్లో మాట్లాడుతుంటే పోలీసులు భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి ఈలోగా ఆషాడ మాసం కావడంతో శ్రీదేవి మంగళగిరిలోని పుట్టింటికి వెళ్ళింది. ఏం జరిగిందో ఏంటో తెలియదు గాని మంగళవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో నా చావుకు నా భార్య కారణం అంటూ సెల్ఫీ వీడియో తీసుకొని ఉరివేసిన ఉరి వేసుకుంటున్న సంఘటన సైతం రికార్డ్ అయ్యేవిధంగా సెల్లు అమర్చి తన నివాసం ఉంటున్న అదే ఇంట్లో భార్య చున్నీతో ఫ్యానుకు ముడి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు జరిగిన ఈ సంఘటనపై సమాచారం అందుకున్న తాడేపల్లి పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు

**తల్లడిల్లిన తల్లి :**

ఒక గాను కొడుకు తనకు తలకొల్లు పట్టకుండా ముందే చనిపోయాడు ఆయన చనిపోయి సంవత్సరం అవుతుంది నువ్వు కూడా చనిపోతే నేను ఏమి కావాలంటూ తల్లి కొడుకు మృతి బోధిస్తుంది ఇష్టం లేకపోతే విడాకులు తీసుకున్నామని చెప్పిన ఎలా ఎందుకు చేస్తున్నావు అంటే తల్లి ఆవేదన వ్యక్తం చేస్తుంది నా కొడుకు చావుకు కారణమైన శ్రీదేవిని ఆమె ప్రియుడిని శిక్షించాలని ఆ తల్లి డిమాండ్ చేసింది.

# మాదక ద్రవ్యాల వినియోగం - మానవ మనుగడకు హానికరం

**▶ జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**
పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా పల్నాడు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో డ్రగ్స్ వినియోగం మరియు వ్యాపారం నివారించేందుకు పోలీసు అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నుండి దూరంగా ఉండాలని సూచించారు ఈ అవగాహన కార్యక్రమంలో విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేసి వారి సేవలను వినియోగించుకొనునున్నట్లు తెలిపారు కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన, నడవడిక, చదువు తదితర అంశాలపై ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా అవగాహన



ఉండాలని ప్రస్తుత సమాజంలో యువత చాలా తేలికగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని వీరిలో 15 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారు ఎక్కువగా ఉంటున్నారని వారు గంజాయి డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి మానసిక నియంత్రణ కోల్పోయి తమ వ్యసనాలను తీర్చుకోవడానికి నేర పవృత్తి వైపు మళ్ళి నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని కావున తల్లిదండ్రులు – ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారు జీవితంలో వారు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని, నేటి బాలలే – రేపటి పౌరులు కనుక ఆరోగ్యకరమైన సమర్ధవంతమైన పౌర సమాజాన్ని నిర్మించడానికి నడుం బిగించాలని పోలీసు అధికారులు తెలిపారు విద్యార్థులు కూడా మంచి – చెడుల విచక్షణా జ్ఞానం కలిగి గంజాయి డ్రగ్స్ మద్యం వంటి చెడు అలవాట్లను దరిచేరనివ్వకుండా మంచి నడవడిక కలిగి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మాటలను శిరసావహించి వారు చూపించే మార్గంలో నడిచి, చదువుపై దృష్టిసారించి మంచి మిత్రులతో స్నేహం చేస్తూ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానిని సాధించేందుకు శ్రమించాలని విద్యార్థులకు సూచించారు మీ పరిసరాలలో గంజాయి మాదక ద్రవ్యాలను ఎవరైనా వినియోగించిన లేదా విక్రయించిన సదరు సమాచారాన్ని దగ్గరలోని పోలీస్ వారికి గాని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని తెలిపారు.

# పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ఈశ్వరరావు, రుస్తుం బాబు

**▶ ఘనంగా టిడిపి మైనార్టీ నేత రుస్తుం బాబు జన్మదిన వేడుకలు**

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రుస్తుంబాబు జన్మదిన వేడుకలు గుంటూరు నగరంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రుస్తుం బాబు జన్మదిన సందర్భంగా మంగళవారం ఉదయం మారుతీ నగర్ లో సుదర్శని ఐ హాస్పిటల్ వారిచే ఉచిత ఐ క్యాంపును ఏర్పాటు చేశారు. 300 మంది వృద్ధులకు కండ్ల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు హాజరై ఉచిత నేత్రవేత్త శిబిరాన్ని ప్రారంభించి అనంతరం ఆయన చేతుల మీదుగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తొలిత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ప్రస్తుతం బాబు జన్మదిన కేకును గుంటూరు నగర మేయర్ కార్యాలయంలో మేయర్ రవీంద్ర కట్ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే మైనార్టీలకు రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. టిడిపి ఆశయాలకు అనుగుణంగా సాధారణ కార్యకర్త స్థాయి నుంచి కృష్ణం బాబు అంచెలంచలుగా ఎదిగాడన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక గుజ్జనగుండ్ల సెంటర్లో రుస్తుం బాబు జన్మదిన భారీ కేకును అభిమానులు,సహచరులు టిడిపి నేతల సమక్షంలో కట్ చేశారు. ఈ సందర్భంగా మల్లె ఈశ్వరరావు మాట్లాడుతూ యువత చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు,రాజకీయ పార్టీల మునుగడ ఉంటుందన్నారు. రుస్తుంబాబు పేద ప్రజలకు సేవలు అందించడం అభినందనీయ



మన్నారు. రుస్తుం బాబు మాట్లాడుతూ తన జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పార్టీ శ్రేణులకు,నాయకులకు, మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి పురోభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# ఈమని పేరుగలపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది







**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని , పేరుగలపూడి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఆర్. విజయబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ను. కౌలురైతులు తప్పనిసరిగా పంట సాగు. దారు హక్కు పత్రం పొందవలసిందిగా కోరారు. వరి సాగు చేస్తున్న పొలాన్ని సందర్శించారు .రైతులకు ఈ పంట నమోదు ప్రాముఖ్యతను తెలియజేసి ,క్షేత్రస్థాయిలో డిజిటల్ పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు .రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రజ్ఞాన్ బాబు, వి.ఎ.ఏ. సంసానమ్మ సుధా, ఎంపీ ఈఓ ప్రియాంక ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన లింగాయపాలెంలో ధార్మిక కార్యక్రమం

**గుంటూరు, మేజర్ న్యూస్ :**



తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మప్రచార పరిషత్ఆధ్వర్యంలో కాకుమాను మండలం చినలింగాయపాలెం శివాలయంలో ధార్మిక కార్యక్రమాలలో భాగంగా రెండో రోజు బుధవారం ప్రవచనం లలో భాగంగా చేబ్రోలుకు చెందిన ప్రవచనకర్త ప్రసాదరెడ్డి ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు రామాయణం, భారతం, భాగవతం, భగవద్గీత లను ఆచరించి జీవనం కొనసాగించాలని, ఇవి మహర్షులు మనకు అందించిన గొప్ప గ్రంధాలని వీటిని అందరు చదివి ఆచరించాలని ఇంకా హిందూ ధర్మం గొప్పతనం గురించి భక్తులకు వివరించారు అనంతరం పరమేశ్వర భజన సమాజం వారిచే భజన కార్యక్రమం తీర్ధ ప్రసాదములు వినియోగం జరిగింది. మేడికొండూరు వెంకటరత్తమ్మ, కొలిశెట్టి పార్ధసారధి, పార్వతమ్మ, గిరికుమారి తదితరులు ఈ కార్యక్రమాలలో పాలు పంచు కున్నారు .

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నా ఎమ్మెల్యే

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**



నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా”చదలవాడ అరవింద బాబు మున్సిపల్ గెస్ట్ హౌస్ నందు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొని నరసరావుపేట పట్టణ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు సబ్బులు నూనె వంటి వస్తువులను ఎమ్మెల్యే డా”చదలవాడ అరవింద బాబు అందించారు రెడ్ క్రాస్ సొసైటీ వారి సేవలను అభినందించారు ఈ కార్యక్రమంలో డా”జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు పాల్గొన్నరు.

# పెద్ద మనసు చాటుకున్న జూలకంటి గౌతమ్ రెడ్డి

**– అనారోగ్యంతో బాధపడుతున్న ఒంటరి మహిళలకు ఆపన హస్తం**
**– ప్రశంసలు అందుకుంటున్న ఎమ్మెల్యే జూలకంటి తనయుడు**

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :**
మాచర్ల నియోజకవర్గం, మండల కేంద్రమైన వెల్దుర్తిలో నివాసం ఉంటున్న ఉడతల పెద్ద అంజమ్మ, ఉడతల చిన్న అంజమ్మ లు అనారోగ్యం కారణంగా తమ కుటుంబ పోషణకు కష్టతర పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో పెద్దదిక్కు లేని ఆ ఒంటరి మహిళల ఇబ్బందిని తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు, మాచర్ల నియోజకవర్గ టిడిపి యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న ఆ ఒంటరి మహిళలకు కుటుంబ పోషణకు అవసరమయ్యే నిత్యవసర సరుకులు అందజేశారు. అదేవిధంగా వారి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరుచుకునేందుకు వైద్య ఖర్చులు నిమిత్తం కొంత మొత్తంలో ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా యువ నాయకులు గౌతమ్ రెడ్డికి ఉడతల పెద్ద అంజమ్మ, చిన్న అంజమ్మ లు కృతజ్ఞతలు తెలియజేశారు.





# పొగాకు రైతులు గిట్టుబాటు ధర అడిగితే తప్పా..?

**– నిరసన చేస్తున్న రైతులపై సీఐ ప్రవర్తన అమానుషం**
**– వ్యవసాయ శాఖ మంత్రి స్పందించండి సారూ..!**
**– వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్**

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**



పొగాకు రైతులు గిట్టుబాటు ధర కావాలని నిరసన తెలుపుతుంటే అది కూడా చేయనీయరా అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ప్రశ్నించారు. రైతు లేనిదే దేశం లేదని ఎంతోమంది మహా గొప్ప కవులు, పెద్దలు చెబుతూ ఉంటారని రాష్ట్రంలో మాత్రం రైతును గౌరవించలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. బుధవారం దాచేపల్లి మండలం గ్రామాల పాడు గ్రామంలో ఎఫ్.సి.ఐ గూడెం వద్ద పొగాకు రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని అద్దంకి నార్కెట్ పల్లి హైవే పై పొగాకుతో నిరసన చేస్తుండగా ఆ భాధిత రైతులపై పోలీసులు వ్యవహరించిన తీరు సరైనది కాదని మండిపడ్డారు. పండించిన పొగాకు ధరకు కూటమి ప్రభుత్వం ఇచ్చే రేటు రవాణా చార్జీలకు కూడా పనికిరాదు మహాప్రభో అంటూ గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై దాచేపల్లి సిఐ భాస్కరరావు దురుసు ప్రవర్తన కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. నేటికైనా వ్యవసాయశాఖ మంత్రి స్పందించి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే రైతులపై దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ కోరారు.

# వైయస్సార్సీపీజి రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీగా చిలక జైపాల్



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** వైసిపి పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీగా చిలక జైపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా చిలుక జైపాల్ మాట్లాడుతూ పార్టీ నాకు ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని అందర్నీ కలుపుకొని ముందుకు పోతానన్నారు. వైయస్సార్సీపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి, మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తము కళ్ళం విజయ భాస్కర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతులు "ఇ" పంట నమోదు చేసుకోవాలి : వ్యవసాయాధికారి కృష్ణయ్య



**పెదకూరపాడు (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని చిన్న మక్కెన,లింగంగుంట్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ రైతులు" ఇ " పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంటకి బీమా చేసుకోవడం ద్వారా తుఫాను లాంటి ప్రమాదాలు వాటిల్లి పంట పాడైపోయిన సందర్భంలో భీమా వర్తిస్తుందని ఆయన అన్నారు. పత్తి, మిరప, కంది, వరి పంటను బట్టి సంవత్సర కాలానికి బీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్వోలు, విఏఏలు,రైతులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంపై న్యాయమూర్తుల అవగాహన ర్యాలీ




**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై అవగాహన, ప్రచార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జిల్లా న్యాయమూర్తి, తెనాలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ చైర్మన్ డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. మధ్యవర్తిత్వంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. శిక్షణ పొందిన న్యాయవాదులను మధ్యవర్తులుగా నియమించి వారి ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వ కేంద్రం ఏర్పాటు చేసి కక్షిదారులు సత్వరమే తమ కేసులు పరిష్కరించుకునే దిశగా ఒక వేదికను ఏర్పాటుచేసినట్లు జిల్లా సంస్థ చైర్మన్ డి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదారులు తమ తమ కేసులను కోర్టు నుండి మధ్యవర్తిత్వం కేంద్రానికి బదిలీ చేయించుకుని ఆ మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను వారితో చర్చించుకుని ఇరువర్గాలు ఒక సానుకూల పరిష్కారానికి రావడానికి ఈ మధ్యవర్తి అవకాశం కల్పిస్తామన్నారు. తదుపరి ఒక ఒప్పందం తయారుచేసుకుని న్యాయవాది సమక్షంలో సంతకాలు చేసి తీరి కోర్టులో అదే ఒప్పందంలోని షరతుల ప్రకారం తీర్పు పొందే అవకాశం ఉందన్నారు. దీని ద్వారా కక్షిదారుల సమయం, ధనం ఆదాతో పాటు కోర్టు ఫీజులు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. కుటుంబ కేసులు, వివాహ సంబంధిత కేసులు, వాహన ప్రమాద కేసులు, సివిల్ కేసులు రాజీ పొందదగిన కేసులు మొదలైనవి ఈ మధ్యవర్తిత్వం ద్వారా ఇరువర్గాల సమక్షంలో పరిష్కారం పొందవచ్చునని తెలిపారు. తెనాలి కోర్టులోని కేసులకు పిల్లి రమేష్, భావానిలు మధ్యవర్తులుగా శిక్షణ పొందినట్లు చెప్పారు. వారి ద్వారా కేసులు పరిష్కారం పొందవచ్చునని చెప్పారు. అనంతరం మధ్యవర్తిత్వం కేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఇందిరా ప్రియదర్శిని, అకా పవన్ కుమార్, వివేక్ వర్ధన్, రాజశేఖర్, ఎం ఎల్ ఎస్ సి సభ్యులు మెహబూబ్, సరళ, విజయ్, బార్ అధ్యక్షులు, కార్యదర్శిలు బేతాళ ప్రభాకర్, హరిదాసు గౌరి శంకర్, న్యాయవాదులు పిల్లి రమేష్, భవాని, పలువురు న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులలో గణిత సామర్థ్యాలు పెంపొందించాలి

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:** విద్యార్థులలో గణిత సామర్థ్యాలను మెరుగుపరిచి వారిలో మేధో వికాసాన్ని పెంపొందించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ నారు. శ్రీనివాసరెడ్డి సూచించారు. బుధవారం అమరావతి రోడ్ లోని కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన తొమ్మిదివ రాష్ట్రస్థాయి యూసి ఎంఏఎస్ (యూసీమాస్) పోటిల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రెయిన్ టెక్నాలజీ బిజినెస్ హెడ్ ఎం. శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. డా. శ్రీనివాసరెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థులకు గణితంలో ఉత్తమ తర్ఫీదు ఇవ్వాలన్నారు. విద్యార్థులలో మేధో వికాసాన్ని పెంపొందించడానికి గణితం దోహదపడుతుందన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ గణితం తో వేగం, కచ్చితత్వాన్ని పెంపొందించవచ్చు అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ సాహితీ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. వైవా స్కూల్ ప్రిన్సిపల్ సరళ దేవి మాట్లాడుతూ అంకగణితానికి మానవ జీవితంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. అనంతరం మూడు విభాగాలలో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెయిన్ సంస్థ ప్రతినిధులు శ్రీకాంత్, రమ, అమర్నాథ్,నితిన్,పూజ,నందిని,మహాలక్ష్మి,లీల,మణి,జ్యోత్స్న,జ్యోతి,జీవన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల మార్కెట్ యార్డ్‌కు మహర్దశ..!

- రూ. 2 కోట్ల 7 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్
- నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వు జారీ
- హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల మేజర్ న్యూస్:**

కూటమి ప్రభుత్వంలో మాచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు మాహర్ధశ పట్టనున్నది. ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డ్ ఆవరణలో గుంటూరు పోవు ప్రధాన రహదారికి పక్కన ఉన్న ప్రధాన ద్వారం ఇరుపక్కలా నూతనంగా 24 కమర్షియల్ దుకాణాలు నిర్మాణాలకు రూ. 2 కోట్ల 7 లక్షల 50 వేల నిధులు కేటాయిస్తూ ఏపీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో నూతన దుకాణాల నిర్మాణంతోపాటు మార్కెట్ యార్డ్ ఈశాన్యంలో నుంచి రాకపోకలు సాగించేందుకు నూతనంగా ఆర్చి నిర్మించి, గేటును కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా నూతన నిర్మాణాలకు నిధులు కేటాయింపులపై మాచర్ల శాసన సభ్యులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పల్నాడు ప్రాంతంలో అత్యంత వెనకబడిన నియోజకవర్గమైన మాచర్లకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వని విధంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధులు కేటాయిస్తూ నియోజకవర్గం అభివృద్ధికి క్షేత్రస్థాయిలో చేయూతనిస్తున్నారని స్పష్టం చేశారు. త్వరలో ఈ నిర్మాణాలకు సంబంధించి అతిరథమహారధులతో శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని ఆయన వివరించారు. యార్డు స్వయం ఆదాయాన్ని పెంపొందించడానికి నూతన దుకాణాల నిర్మాణాలు దోహదపడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంతోపాటు మాచర్ల నియోజకవర్గం శరవేగంగా నవీకరించబడుతోందని ఎమ్మెల్యే జూలకంటి ధీమా వ్యక్తం చేశారు.





# ప్రణాళిక అబద్ధంగా అభివృద్ధి పనులు చేయాలి



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**

ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు నిర్వహించాలని జడ్పిటిసిలు, ఎంపీపీల శిక్షణ కార్యక్రమంలో శిక్షకులు డి. శేఖర్, సదాశివ కుమారి, వాసంతి సూచించారు . గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పిటిసిలు ఎంపీపీ లకు బుధవారం రెండవ రోజు జరిగిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. తమ పరిధిలోని అభివృద్ధి పనుల విషయంలో అందర్నీ సమానంగా చూడాలన్నారు. ప్రతి శాఖ విషయంలో అవగాహన కలిగి ఉంటే పని సులభతరం అవుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరు వాటి వివరాలను తెలియజేశారు . కార్యక్రమంలో డి. టి. ఏ. నాగేశ్వరరావు, కరీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నడికుడు వ్యవసాయ మార్కెట్లో కిసాన్ మేళ



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గ, దాచేపల్లి టౌన్ లోని నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డులో నేడు"కిసాన్ మేళా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

# నరసరావుపేటలో వాహన తనిఖీలు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** నరసరావుపేట 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్. యు. బి (రోడ్ అండర్ బ్రిడ్జ్) వద్ద నేరాల నివారణ, ప్రజల భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. వి. చరణ్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు మరియు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు ఈ తనిఖీలలో భాగంగా ట్రిబుల్ రైడింగ్, మైనర్ల చేత డ్రైవింగ్, ప్రమాదకరమైన (రాష్ & నెగ్లిజెంట్) డ్రైవింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టబడింది. చట్ట ఉల్లంఘనలపై అవసరమైన పునరావృత చర్యలు తీసుకోబడినవి. వాహనాల పత్రాలు పరిశీలించబడినవి మరియు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడ్డాయి ఇలాంటి తనిఖీలు నిత్యం కొనసాగుతాయని, ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలియజేస్తూ ఇటువంటి తనిఖీల సమయంలో ప్రజలు సహకరించాలని కోరడమైనది.

# వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన పెద్దింటి శ్రీనివాసరావు



**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండలంలోని రాజుపాలెం ఆర్ అండ్ ఆర్ సెంటర్ కి పెద్దింటి శ్రీనివాసరావుని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా బుధవారం ప్రకటించారు, ఈ సందర్భంగా సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్చం అందజేశారు, ఈ సందర్భంగా పెద్దింటి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాకు వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇచ్చినటువంటి రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంచుల నరసింహారావు కు మరియు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు,

# రాజారెడ్డి పాలనతో రాష్ట్రాన్ని స్వరనాశనం చేసిన జగన్ : చీఫ్ విప్ జీవీ

- జగన్ ఇదే ధోరణి కొనసాగిస్తే 11 నుంచి 1కి పడిపోవడమూ ఖాయం : జీవీ
- సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్ :** రాజారెడ్డి పాలనతో రాష్ట్రాన్ని స్వరనాశనం చేసిన జగన్ ఇంకా ఇదే ధోరణి కొనసాగిస్తే 11 నుంచి 1కి పడిపోవడమూ ఖాయమని హెచ్చరించారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వైకాపా నాయకులు ఇంకా "నరకండి, చంపండి" అనే భాషతో రాజకీయాలను కలుషితం చేస్తున్నారని, ఈ విధమైన ప్రవర్తనను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. ఈసీ కూడా విషయాన్ని తీవ్రంగా తీసుకుని ఆ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని కోరారు. బాపట్ల జిల్లా సంతమాగులూరులో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించింది. చైర్మన్‌గా తేలప్రోలు రమేష్ ప్రమాణం చేస్తే, పాలక మండలి సభ్యులు కూడా అదే కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన జీవీ . "రాజారెడ్డి పాలన"ను గుర్తు చేస్తూ, జగన్ పాలనలో రాష్ట్రం స్వరనాశనానికి గురయ్యిందని విమర్శించారు. వ్యవస్థలు దెబ్బతినేలా చేశాడని, ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికి ఏకపక్షంగా పనిచేశాడని మండి పడ్డారు. అందుకే ప్రజలు ఈ రకమైన నాయకత్వాన్ని తిరస్కరించారని, 151 సీట్ల నుంచి 11కి పడిపోవడం దానికి నిదర్శనమన్నారు. ఆ గతాన్ని గుర్తు చేసుకుని ఇకనైనా జగన్ తన తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు అంశంపైనా మాట్లాడిన జీవీ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చెల్లించిన ధరకు ఈ పొగాకు కొనుగోలు చేయడం ద్వారా రైతులకు మేలు జరిగిందని అన్నారు. ఇకపై రైతులు మరింత లాభదాయకమైన పంటలవైపు దృష్టి సారించాలన్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో పేదలకు న్యాయం



**లాలుపురం(గుంటూరు), మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులకు, పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో తగిన న్యాయం జరుగుతోందని గుంటూరు మండలం లాలుపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అల్లం సాంబశివరావు అన్నారు. బుధవారం గ్రామంలో సాంబశివరావుతోపాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మేలు చేకూర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని భట్లూరు గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ప్రతి ఇంటికి మేలు చేకూర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైసిపి పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టి.. రాష్ట్ర ప్రగతి– ప్రజాసంక్షేమాలను పరుగులు పెట్టిస్తూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకొచ్చిన దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. సుపరిపాలన ద్వారా ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం అందిస్తోంది కూటమి ప్రభుత్వం అన్నారు. ఎన్నికల హామీలు అన్ని నెరవేరుస్తున్నామా, ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా చర్చించి పథకాల గురించి తెలుసుకుంటున్నామన్నారు. సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ప్రజలకు స్వయంగా వివరించరు . ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# మంగళగిరి నియోజకవర్గంలో త్వరలో పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాలు

- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
మంగళగిరి నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలకు త్వరలో శాశ్వత ఇళ్ల పట్టాలు , టిడ్కో ఇళ్ల మంజూరు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలక్టరేట్ లోని మినీ ఎస్. ఆర్. శంకరన్ హాల్ లో మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి పై జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా తో కలసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం వుంటున్న పేద వారికి రాష్ట్ర విద్య , ఐటి ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించినందున దేవాదాయ , ఆర్ అండ్ బి , జిల్లా పరిషత్ , మున్సిపల్ , రైల్వే శాఖల అధికారులు సమన్వయంతో ఆగస్టు నాటికి ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని పేదవారి కోసం టిడ్కో గృహ సముదాయల నిర్మాణం కోసం స్థలం సేకరణ చేయాలని కోరారు. ప్రస్తుతం వున్న టిడ్కో గృహ సముదా యల వద్ద వున్న పార్క్‌ను అభివృద్ధి చేయాలని యంటీయంసీ అధికారులకు సూచించారు. యంటీయంసీ పరిధిలో సమీకృత అండర్ డ్రైనేజ్ పనులు త్వరలో ప్రారంభించే చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులైన కూరగాయలు , పూలు , పండ్ల మార్కెట్లు , చేపల మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్థలాలకు సంబంధించి గౌరవ కోర్టుల పరిధిలో వున్న అంశాలను త్వరలో పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి కుమారి, డిఆర్ఓ ఎన్. ఎస్. కే. ఖాజావలి , జెడ్పీ సిఇఓ జ్యోతిబసు , పీడీ హౌసింగ్ ప్రసాద్ , యంటీయంసీ కమిషనర్ అలీం బాష, సిటి ప్లానర్ అశోక్ , ఆర్ అండ్ బి , దేవాదాయ , మున్సిపల్ , రైల్వే శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మొర్జంపాడు లో సుపరిపాలలో తొలి అడుగు

**– టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు : శ్రీకాంత్**



**మాచవరం మేజర్ న్యూస్ :**
గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ క్యాంపెయిన్ కార్యక్రమం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో నిర్వహించడం జరిగిందని గురజాల నియోజకవర్గ టిఎన్ ఎస్ఎఫ్ అధ్యక్షులు గడిపూడి శ్రీకాంత్ అన్నారు. మొర్జంపాడు లోని ఎస్సీ కాలనీ డోర్ టు డోర్ తిరుగుతూ టిడిపి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నియోజకవర్గంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సూపర్ సిక్స్ పథకాలు నియోజకవర్గంలో అందరికి అందే విధంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చూడడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గడిపూడి నరసింహారావు పోతుల రాజు మరియు బాబు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠాలు చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తమ నియోజకవర్గంలో విద్యా రంగంలో అద్భుతమైన కృషి చేస్తూ రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు. బుధవారం నరసరావుపేట పట్టణంలోని అంబేద్కర్ పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం కిట్లను అందించడమే కాక స్వయంగా ఉపాధ్యాయుడిగా మారి పిల్లలకు పాఠాలు బోధించి, విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టికను సైతం పరిశీలించి వారి విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపారు రాజకీయ నాయకుడిగా కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా, విద్యా రంగంలో చురుకైన పాత్ర పోషిస్తూ పిల్లల భవిష్యత్తును మెరుగు పరిచేందుకు తన వంతు కృషి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా తరగతి గదిలోకి అడుగు పెట్టి, విద్యార్థులతో సంభాషిస్తూ వారికి జ్ఞానాన్ని పంచడం ద్వారా విద్యా వ్యవస్థపై తన నిబద్ధతను చాటుకున్నారు. ఈ సంఘటన మిగతా నాయకులకు ఒక స్ఫూర్తిదాయక ఉదాహరణగా నిలుస్తోంది. విద్యార్థులకు కేవలం సౌకర్యాలు కల్పించడమే కాకుండా వారితో నేరుగా సంబంధం ఏర్పరచుకోవడం వారి విద్యాభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని డాక్టర్ చదలవాడ చూపించారు. ఆయన ఈ చొరవ ఇతర రాజకీయ నాయకులను కూడా విద్యా రంగంలో చురుకుగా పాల్గొనేలా ప్రేరేపిస్తుందని, దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని విద్యాశాఖ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు వంటి నాయకుల చొరవతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం పెరుగుతుందని, విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉంటుందని స్థానికులు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఐనవోలులో నిద్రిస్తున్న దంపతులపై పెట్రోల్ దాడి

## నూజెండ్ల మండలంలో దారుణ ఘటన





**వినుకొండ, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం అయినవోలు గ్రామంలో బుధవారం తెల్లవారుజామున నిద్రిస్తున్న దంపతులపై గుర్తు తెలియని సి నిప్పు అంటించిన. దారుణ ఘటన చోటుచేసుకుంది. ఆరుబయట నిద్రిస్తున్న దంపతులపై గుర్తుతెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పుపెట్టారు. తెల్లవారుజామున సుమారు 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది ఈ దాడిలో దంపతులు తీవ్ర గాయాలపాలయ్యారు. మంటల్లో చిక్కుకున్న వారి అరుపులు వినిపించడంతో స్థానికులు వెంటనే స్పందించి, మంటలను ఆర్పేసి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వారిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దర్యాప్తు ప్రారంభించి, ఈ దాడికి పాల్పడిన వారిని గుర్తించి, పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ దాడి వెనుక గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. వ్యక్తిగత కక్షలు, ఆస్తి వివాదాలు లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ఘటన ఐనవోలు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం సృష్టించింది. ఆరుబయట నిద్రిస్తున్న వారిపై ఇలాంటి దారుణమైన దాడి జరగడం ప్రజల్లో భయాందోళనలను కలిగించింది. నిందితులను త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గాయపడిన దంపతుల ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్న సాయిరాం సంకల్పం!






**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆయన చిన్నతనంలో అష్టకష్టాలు పడి చదువుకున్నారు. తన స్వగ్రామంలో ఏడవ తరగతి వరకే ఉండడంతో సుదూర ప్రాంతానికి వెళ్ళి స్కూలు విద్య పూర్తి చేసుకున్నారు. ఉన్నత విద్యాభ్యాసం కోసం కూడా ఆయన నాటి పరిస్థితులతో పెద్ద యుద్ధమే చేశారు. ఇదంతా గతం! ఇప్పుడాయన ఒక విజయవంతమైన ప్రవాస ఆంధ్రుడు! అయినా విజయ గర్వంతో విర్రవీగకుండా.. ఎదిగిన కొద్దీ ఒదుగుతూ ముందుకు సాగుతున్న అతని పేరు ఏరువ సాయిరాం! గుంటూరు రూరల్ మండలం, పెద పలకలూరు గ్రామానికి చెందిన ఏరువ సాయిరాం ఉత్తమమైన నడవడికతో ఉన్నత శిఖరాలు అధిరోహించినప్పటికీ తాను ఈ స్థాయికి చేరడం వెనుక పడిన కష్టాలను మాత్రం మర్చిపోలేదు. అందుకే విలాసవంతమైన జీవితం కొనసాగించే అవకాశం ఉన్నప్పటికీ అత్యంత నిరాడంబరంగా జీవనం గడుపుతున్నారు. అంతే కాక తనలా విద్యను అభ్యసించేందుకు ఎవరూ కష్టపడకూడదన్న సదుద్దేశంతో ఏటా వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులకు తన తండ్రి ఏరువ కోటిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉపకార వేతనాలు అందిస్తూ విద్యాదాతగా వెలుగొందుతున్నారు. తన స్వగ్రామమైన పెద్ద పలకలూరులో ఉన్నత పాఠశాల లేకపోవడం వలన చిన్నతనంలో తాను అనుభవించిన క్షోభ మరే ఇతర చిన్నారులు అనుభవించకూడదని తన తండ్రి ఏరువ కోటిరెడ్డి పేరు మీద జడ్పీ హైస్కూల్‌కి స్థలం ఇవ్వటంతో పాటు 1998లో పాఠశాల భవనం కూడా నిర్మించి ఇచ్చారు. అంతే కాక ఏడవ తరగతి వరకు ఉన్న అక్కడి పాఠశాలలో

- **కోటిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుకు అంకురార్పణం!!**
- **ఏటా వేలాది మందికి**
- **సాయిరాం అందిస్తున్న ఉపకార వేతనాలు**
- **నేడు పెద పలకలూరులో ఉపకార వేతనాల పంపిణీ**
- **1525 మంది విద్యార్థులకు రూ. 45 లక్షలు అందజేత**

పదవ తరగతి వరకు విద్యను బోధించేందుకు వీలుగా అవసరమైన అన్ని అనుమతులు లభించేలా కృషి చేసి, తమ గ్రామంతో పాటు చుట్టుపక్కల గల తురకపాలెం, చిన పలకలూరు, మల్లవరం తదితర గ్రామాల విద్యార్థులకు ఉపయుక్తంగా తీర్చిదిద్దారు. అంతటితో ఆగకుండా పేద విద్యార్థులకు ఇంకా ఏదో చేయాలని ఒక తలంపుతో 2001 సంవత్సరం నుండి ఉపకార వేతనాల రూపంలో పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు.

తొలుత తల్లిదండ్రులు లేని ఒక వంద మంది విద్యార్థులను గుర్తించి ఒక్కొక్కరికి 3000 రూపాయల చొప్పున ఆర్థిక సాయంతో ప్రారంభించిన ఆయన అంచలంచలుగా విద్యార్థుల సంఖ్యను వేలాదిగా పెంచుకుంటూ పోయి తన దాన గుణాన్ని విశాలంగా విస్తరించారు. ఇలా 2012 వరకు కొన్ని కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన తర్వాత 2012 నుండి మరింత ఎక్కువ మంది విద్యార్థులకు సహాయం అందాలన్న సంకల్పంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలను ఎంచుకొని ప్రతి స్కూలుకు, ప్రతి సంవత్సరం 36000 చొప్పున అంటే పదవ తరగతిలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు తలా 5000 చొప్పున, 6, 7, 8, 9 తరగతుల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన నలుగురు విద్యార్థులకు తలా ఒక వెయ్యి రూపాయలు చొప్పున ఏటా అందిస్తున్నారు. అంతే కాక తల్లిదండ్రులు లేని లేదా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన 20 నుంచి 30 మంది విద్యార్థులకు ప్రతి నెలా లక్ష రూపాయలు ఇవ్వటం జరుగుతుంది. 2012 నుంచి ఇంటర్, బీటెక్ విద్యార్థులతో పాటం ఎంబీబీఎస్, తదితర కోర్సులు చేసే 500 మందికి పైగా విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు అందించడం జరుగుతోంది. ఇలా 2012 నుంచి 2024 వరకు సుమారుగా ప్రతి సంవత్సరం 60 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం జరిగింది.

**నేడు ఉపకార వేతనాల పంపిణీ**

ఈ సందర్భంగా ఏరువ సాయిరాం మాట్లాడుతూ, తనలా ఎవరూ కష్టపడి కాకుండా ఇష్టపడి మాత్రమే చదువుకోవాలన్న సంకల్పంతోనే తన తండ్రి పేరిట ఏరువ కోటిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 1525 మంది విద్యార్థులకు 45 లక్షల రూపాయలకు పైగా ఉపకార వేతనాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని.. గురువారం ఉదయం పెద్ద పలకలూరులోని శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ గ్రౌండ్‌లో ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం ప్రారంభమౌతుందని ఆయన ప్రకటించారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777

# సీఎం గురించి మాట్లాడితే సహించేది లేదు

- నీ జగన్నాటకాలు ఎవరికి తెలియంది?
- మన్నవ ఆగ్రహం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన ఆ పార్టీ అధి నేత జగన్... ఇప్పుడు చట్టాలు, న్యాయం, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం అత్యంత హాస్యాస్పదంగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రప్పా... రప్పా నురుకుతాం అనే సినిమా డైలాగ్‌లు ప్రదర్శిస్తే తప్పేంటీ అని సమర్థించుకుంటున్న జగన్ రెడ్డి... బోసడీకే అనే డైలాగు కూడా సినిమాలోనిదే అనే విషయం మర్చిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బోసడీకే అనే డైలాగ్‌కు విపరీతార్థాలు తీసి టీడీపీ కార్యాలయాలు, నాయకుల ఇళ్లపై దాడులు చేయించిన జగన్... నేడు తమ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని గింజుకోవడం వింతగా ఉందన్నారు. వైసీపీ నాయకులు ఇంకా "నరకండి, చంపండి" అనే భాషతో రాజకీయాలను కలుషితం చేస్తున్నారని, ఈ విధమైన ప్రవర్తనను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధికారం కోసం వికృత ఆలోచనలు, శవాలు, అబద్ధాలే పునాదిగా జగన్ రాజకీయాలు చేస్తున్నారని, వైసీపీ పాలనలో చట్టాలు, లా-అండ్ ఆర్డర్ నిర్వీర్యమైందన్నారు. 2019 ఎన్నికల వేళ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించిన జగన్.. ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోగానే.. వారికి ముఖం చాటేశాడన్నారు. ఎక్కడ తాను చెప్పిన వాటిపై తనను నిలదీస్తారోనన్న భయంతో పరదాలు.. పోలీసు పహారాల మధ్య దాక్కొని పాలన చేశాడని, చంద్రబాబు 143 హామీలిచ్చాడని అబద్ధాలాడుతున్న జగన్.. ముందు తాను ప్రజలకు చెప్పిన హామీలపై బహిరంగ చర్చకు రావాలన్నారు.

**వందల కొద్ది హామీలు ఇచ్చి మోసం చేసిన జగన్...**

"వారంలో సీపీఎస్ రద్దన్నాడు.. హామీపై ప్రశ్నించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులపై కక్షసాధింపులకు పాల్పడ్డాడు. దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానన్నాడు... చివరకు కల్తీమద్యం అమ్మి ఆడబిడ్డల తాళిబొట్లు తెంచాడు. 45 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు పింఛన్ ఇస్తానని... వంచించాడు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అని... నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టాడు. ఏటా మెగా డీఎస్సీ అమలు చేస్తానని చెప్పి... ఆశావహుల ఆశలపై నీళ్లుచల్లాడు. ప్రతి ఊరిలో మినరల్ వాటర్ ప్లాంట్ పెడతానని.. చంద్రబాబు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్లు మూసేయించాడు. 5ఏళ్లలో 30 లక్షల ఇళ్లు కట్టిస్తానని మాటిచ్చి.. టీడీపీ కట్టించిన టిడ్కో ఇళ్లకు రంగులేసి పాడుపెట్టాడు. కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్ని మారుస్తానని చెప్పి.. సర్కార్ దవాఖానాల్లో దూది... సిరంజీలు కూడా లేకుండా చేశాడు. చివరకు కరోనా సమయంలో ఆక్సిజన్ అందించలేని జగన్ అసమర్థత లక్షలాది చావులకు కారణమైంది.